www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

సంపుటి - 2 సంచిక -231 ఆదివారం 3 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# మోడీ గారూ ఇది మా గ్యారంటీ



ప్రధాని మోడీ విమర్శలకు ఎక్స్ వేదికగా రేవంత్ ఘాటు సమాధానం

- బిజెపి రాష్ట్రాల్లో చీకట్లు..మా రాష్ట్రంలో వెలుగులు
- 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చాం
- 11 నెలల్లోనే 50వేల మంది యువతకు ఉద్యోగాలు
- బిఆర్ఎస్ దుషపరిపాలనకు చరమగీతం పాడాం
- పేదలకు ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచాం



హైదరాబాద్,నవంబర్ 2: ప్రజావినికిడి:
కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీ విమర్శలకు ఘాటు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లువిరుస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చామని.. 11 నెల్లల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రియమైన నరేంద్ర మోదీ జీ. నా రాష్ట్రం, నా ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలలో అనేక అపోహలు, అవాస్తవాలపై స్పష్టత ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను. డిసెంబర్ 7 న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఆనందం ఆశలు వెల్లువెత్తాయి. దశాబ్దం బీఆర్ఎస్ దుష్పరిపాలన పోయి ప్రజల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే, తెలంగాణ ప్రభుత్వం మొదటి, రెండవ వాగ్దానాన్ని నెరవేర్చింది.

మిగతా 2లో.

## కెనడా మంత్రి వ్యాఖ్యలపై భారత్ అసంతృప్తి


నిరాధార ఆరోపణలు ఖండిస్తున్నాం
విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్



న్యూఢిల్లీ, నవంబర్ 2: ప్రజావినికిడి: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై కెనడా మంత్రి చేసిన వ్యాఖ్యలపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యలపై కెనడా హైకమిషన్ ప్రతినిధిని పిలిపించామని విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. కమిటీ ముందు హోంశాఖ మంత్రి షా గురించి కెనడా మంత్రి డేవిడ్ మారిసన్ చేసిన నిరాధారమైన ఆరోపణలను భారత ప్రభుత్వం తీవ్రంగా నిరసిస్తోందన్నారు. భారత్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు, ఇతర దేశాలను ప్రభావితం చేసే వ్యూహంలో భాగంగా కెనడా ఉన్నతాధికారులు ఉద్దేశపూర్వకంగానే అంతర్జాతీయ మీడియాకు లీక్ ఇస్తున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారహిత చర్యలు ద్వైపాక్షిక సంబంధాలపై తీవ్ర పరిణామాలను కలిగిస్తాయని హెచ్చరించారు. ఇటీవల కెనడా ఖలిస్తానీ ఉగ్రవాది హత్యకుట్రలో భారత కేంద్ర మంత్రి అమిత్ షా పేరును ప్రస్తావించింది. ఆ దేశ విదేశాంగ వ్యవహారాల డిప్యూటీ మినిస్టర్ డేవిడ్ మారిసన్ లీకుల ఆధారంగా ది వాషింగ్టన్ పోస్ట్ పత్రిక కథనం ప్రచురించింది. లీకులను తాను చేసినట్లుగా మారిసన్ అంగీకరించారు. ఈ కుట్ర వెనుక అమిత్ షా హస్తమున్నదని తానే వాషింగ్టన్ పోస్టుకు చెప్పానని కెనడా పార్లమెంటరీ ప్యానెల్ ఎదుట డేవిడ్ మారిసన్ అంగీకరించారు. ఆ పత్రిక జర్నలిస్టు తనకు కాల్ చేసి ఆ కుట్ర వెనుక ఉన్నది ఆయనే (అమిత్ షా) నా అని అడిగారని.. ఔనని చెప్పినట్లు వివరించారు. భారత అధికారులు, అమిత్ షా ప్రమేయం ఉన్నదని కెనడా అధికారులు చెప్పారంటూ ఇటీవల వాషింగ్టన్ పోస్ట్ పత్రిక ఇటీవల ఓ కథనం ప్రచురించింది. అయితే, కెనడా అధికారులు మాత్రం ఇందుకు ఆధారాలు చూపడంలో విఫలమయ్యారు. ఈ వ్యవహారంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజాపాలన అంటే ప్రతిపక్షం గొంతు నొక్కడమా?

ప్రశ్నిస్తే కేసులు ,బెదిరిస్తారా
శ్రీనివాస్ గౌడ్ తదితరులపై కేసులు దారుణం
ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



హైదరాబాద్,నవంబర్ 2: ప్రజావినికిడి: ప్రజాపాలన అంటే ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా అని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్త కాదని, ఎన్ని బెదిరింపులకు పాల్పడినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. తమ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు

మిగతాది 2లో...

## సంక్రాంతిలోపు స్థానిక ఎన్నికలు

ప్రచారం కోసమే తెలంగాణ సిఎం మార్పు
ఇందిరమ్మ ఇళ్ల కోసం అడుగులు వేస్తున్నాం
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టీకరణ



హైదరాబాద్,నవంబర్ 2: ప్రజావినికిడి:
తెలంగాణలో సీఎం మార్పుపై బిజెఎల్‌పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అటు కాంగ్రెస్, ఇటు మంత్రులు భగ్గుమన్నారు. ఈ ప్రచారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘాటుగా స్పందించారు. శనివారం మీడియాతో మంత్రి మాట్లాడుతూ... కేవలం ప్రచారం కోసం ఇలాంటి వ్యాఖ్యాలు చేస్తున్నారని కొట్టి పారేశారు. సంక్రాంతి పండగ ముందు సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

మిగతాది 2లో...

## కొంతకాలంగా యూనివర్సిటీలపై నమ్మకం సన్నగిల్లుతోంది



2లో.

: సీఎం రేవంత్ రెడ్డి
కొత్తగా నియమితులైన వీసీలతో సీఎం సమావేశం
వర్సిటీల విశ్వాసం పెంచేలా పని చేయాలని సీఎం సూచన

## సాగర్‌లో పర్యాటక శోభ

2లో.

శ్రీశైలం వరకు లాంచీ ప్రారంభం



2లో.

## మెట్రో రైలు రెండో దశ నిర్మాణానికి పరిపాలన అనుమతులు జారీ

హైదరాబాద్‌లో విస్తరించనున్న మెట్రో రవాణా సౌకర్యం
రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణం

## అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

తెల్లారితే బూట్ల చప్పళ్లతో తెల్లారుతున్న తెలంగాణ
ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు




హైదరాబాద్,నవంబర్ 2: ప్రజావినికిడి:
కేసీఆఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారంరం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారాలని సూచించారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపద లోనూ గత పదేండ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశుసంపదలోనూ గణనీయ వృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం తమదని వెల్లడించారు. తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో క్లళెంవేశాని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్ర లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ ఎక్స్ వేదికగా సూచించారు.

మిగతాది 2లో...

## జమ్ము కశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదులు ఏరివేత

ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఆర్మీ



2లో.

# అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

(మొదటి పేజి తరువాయి)

పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్దరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మెట్రో రైలు రెండో దశ నిర్మాణానికి పరిపాలన అనుమతులు జారీ

హైదరాబాద్,నవంబర్ 2: ప్రజావినికిడి:హైదరాబాద్‌లో మెట్రో రైలు రెండో దశ నిర్మాణానికి పరిపాలన అనుమతులు జారీ అయ్యాయి. రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర నిర్మాణం చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.24,269 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తోంది. మెట్రో రైలు రెండో దశ నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం జీవో 196ను జారీ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మెట్రో రైలు రెండో దశను చేపడుతున్నారు.మెట్రో రైలు రెండో దశ నిర్మాణానికి రాష్ట్ర వాటా రూ.7,313 కోట్లు కాగా, కేంద్రం వాటా రూ.4,230 కోట్లు. అలాగే, జికా, ఏడీబీ, ఎన్డీబీ నుంచి రూ.11,693 కోట్ల రుణాలు తీసుకోనుంది. మెట్రో రెండో దశ నిర్మాణంతో మెట్రో రైలు రవాణా సౌకర్యాలు మరింత విస్తరించనున్నాయి.

# ప్రజాపాలన అంటే ప్రతిపక్షం గొంతు నొక్కడమా?

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు


(మొదటి పేజి తరువాయి)

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తోపాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇండ్లు ఎందుకు కూలగొట్టారని ప్రశ్నించినందుకు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై తన కుటుంబ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టినంత మాత్రానా భయపడేది లేదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో 60, 70 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టేందుకు జాబితాలు సిద్ధం చేసినట్టు తెలిసిందని ఏ ఒక్కరూ భయపడవద్దని మీకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. వరద భాస్కర్ ఇంటికి పోతే అతనిని పోలీస్ వాళ్లు కొట్టారని బాధపడితే అడుగుదామని పోతే సీఐ లేరంటే కింద కూర్చున్నాం.. దానికి కూడా కేసు నమోదు చేసారా అంటూ ప్రశ్నించారు. కూలగొట్టిన దివ్యాంగుల ఇండ్లను కట్టివ్వమని కోరినం అదికూడా తప్పా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పన్నపల్లి బ్రిడ్జి నిర్మాణం రెండేండ్లలో పూర్తి చేశాం, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పెద్ద దవాఖాన నిర్మాణం చేశాం. వీటిపై అసత్య ప్రచారాలతో ఎన్నికల్లో ఓడించారు. ఇప్పటికీ అదే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. పేదల పక్షాన అడుగుతున్న వారిపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమాల్లో అనేక కేసులు నమోదు చేసినా జంకలేదు. ఇప్పుడు మీరు పెట్టే కేసులకు బెదిరిపోతామా.. మీ బండారాన్ని బయటపెట్టేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారులు, పోలీసులు కూడా గుర్తెరిగి ప్రవర్తించాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

# జమ్ము కశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదులు ఏరివేత

న్యూఢిల్లీ నవంబర్ 2: ప్రజావినికిడి: జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోంది. తాజాగా అనంత్‌నాగ్ జిల్లాలో శనివారం ఉదయం ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో హల్కన్ గలి ప్రాంతంలో భద్రతా బలగాలు, స్థానిక పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులకు భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. కాగా, కశ్మీర్ లోయలో శుక్రవారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన వలస కార్మికులపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన చేసిన విషయం తెలిసిందే. ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు కార్మికులు చనిపోగా.. ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వారిని శ్రీనగర్‌లోని జేవీసీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో అప్రమత్తమైన భద్రతా బలగాలు కశ్మీర్ లోయలో ఉగ్రవాదుల కోసం తీవ్రంగా గాలింపు చేపడుతున్నారు. మరోవైపు శనివారం ఉదయం నుంచి శ్రీనగర్‌లోని ఖాన్యార్ ప్రాంతంలో తుపాకుల మోత మోగుతోంది. ఇక్కడ ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నట్లు కశ్మీర్ జోన్ పోలీసులు తెలిపారు. శుక్రవారం యూపీకి చెందిన ఇద్దరు వలస కార్మికులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా ఆ ప్రాంతంలో కార్డన్‌సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. అప్రమత్తమైన భారత దళాలు.. వారిపై ఎదురు కాల్పులకు దిగారు. ప్రస్తుతం అక్కడ ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటి వరకూ ఇరువైపులా ఎలాంటి ప్రాణ నష్టం జరిగినట్లు నివేదికలు లేవని వెల్లడించారు.

# ఉపాధి హామీ పనులపై మంత్రి సీతక్క సమీక్ష..



హైదరాబాద్,నవంబర్ 2: ప్రజావినికిడి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై డీఆర్డీఏలతో సచివాలయంలో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వచ్చే ఐదు మాసాల్లో చేయాల్సిన పనులపై సమీక్షించారు. నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. మార్చి లోపు ఉపాధి హామీ పనుల కోసం రూ. 1372 కోట్ల నిధులు విడుదల చేసినట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులపై మంత్రి సీతక్క మార్గ నిర్దేశం చేశారు.మహిళలకు ఉపాధి భరోసా,పంట పొలాలకు బాటలు, పండ్ల తోటల పెంపకం, ఇంకుడు గుంతలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛ భారత్ మిషన్ కోసం ఉపాధి నిధులు వెచ్చించేలా క్షేత్రస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

# మోడీ గారూ ఇది మా గ్యారంటీ

(మొదటి పేజి తరువాయి)

అన్ని టీజీఎస్ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రి కవరేజీని విడుదల చేసింది. గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఒక సంవత్సరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 3,433.36 కోట్లు ఖర్చు చేశాం. మా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే, మేము రైతులకి భరోసా ఇస్తూ రైతు రుణమాఫీని అమలు చేశాం. 22 లక్షల 22 వేల మంది రైతులు ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా, రాజులా జీవిస్తున్నారు. రూ. 2,00,000 వరకు రైతుల రుణాలన్నీ మాఫీ చేయబడ్డాయి. 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు. ఇళ్లకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో మహిళలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉంటే, కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500 కే సిలిండర్ లభిస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా హయాంలో ఇప్పటివరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్‌లు జరిగాయి. 42,90,246 మంది లబ్ధిపొంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువత కోసం ఉద్యోగ నియామకాలను చేపట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను 11 నెలల కంటే తక్కువ సమయంలో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం 50,000 మంది అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించింది. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను విస్మరించింది. దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రం చేసి పునర్వైభవం తీసుకొస్తున్నాం. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురై, ధ్వంసం చేసిన మా సరస్సులు, నాలాలు విలువైన నీటి వనరులను కూడా మేము పరిరక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం సరస్సు కూడా ఆక్రమణకు గురికాలేదు. అలాగే మేము ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. మేము యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, జఎ స్పోర్ట్స్ యూనివర్శిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం బాల్ రోలింగ్‌ను సెట్ చేశాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు.గత 11 నెలల్లో మేము తెలంగాణలో చీకట్లను పారద్రోలి వెలుగులను నింపాం' అని రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్టు చేశారు.ప్రధాని మోదీ విమర్శలకు 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

# సంక్రాంతిలోపు స్థానికఎన్నికలు

(మొదటి పేజి తరువాయి)

ఇకపోతే తెలంగాణ సీఎం మార్పు ఉండదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి పీరియడ్ ఇంకా నాలుగేండ్ల ఒక నెల ఉందని.. పూర్తి కాలం రేవంత్ రెడ్డినే సీఎంగా ఉంటారని తెలిపారు. ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏమైనా చిన్న చిన్నవి ఉంటే అవి టీ కప్పులో తుఫాను మాత్రమే అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. మంత్రి ఇంకా మాట్లాడుతూ.. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తామన్నారు. గ్రామ సభలు పెట్టి ఇండ్లను మంజూరు చేస్తామని.. నాలుగు విడతల్లో 5 లక్షలు పేమెంట్ చేస్తామన్నారు. ఫౌండేషన్ లెవల్‌కు లక్ష, లెంటల్ లెవల్‌కు 1.25 లక్షలు, స్లాబ్ లెవల్‌కు 1.75 లక్షలు, పూర్తి అయ్యాక లక్ష చెల్లిస్తామన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం ఉంటుందన్నారు. సొంత స్థలంలో ఇండ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసి నిర్మాణం మొదలు పెట్టిన ఇండ్లకు కూడా సహాయం చేస్తామన్నారు. ఈ నెల 20లోపు ఇందిరమ్మ కమిటీలు లబ్దిదారుల జాబితాను పంపిస్తాయన్నారు. నెలాఖరుకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి అవుతుందని వెల్లడించారు. ఆ వెంటనే ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఫ్రీ ఇసుక ఇచ్చే అవకాశాలు పరిశీలిస్తామన్నారు. కేంద్ర గృహ నిర్మాణ స్కీం అడాప్ట్ చేసుకుంటున్నామని.. పేద ప్రజలకు అన్యాయం జరగొద్దని కేంద్రం ఎన్ని కండిషన్‌లు పెట్టినా ఒప్పుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై కేంద్రం లోగో పెట్టుకోవడానికి కూడా ఒప్పుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలకు కేంద్ర మంత్రులను ఆహ్వానిస్తామన్నారు. రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులను కూడా ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ÷ూబోయే నాలుగేళ్లు 20 లక్షల ఇండ్ల నిర్మాణం టా÷-గ్గ÷ట్ పెట్టుకున్నామని.. తల తాకట్టు పెట్టైనా పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. మొదటి విడత ఇండ్లకు 26 వేల కోట్ల భారం ప్రభుత్వంపై పడుతుందన్నారు. తెలంగాణ సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డిని వచ్చే ఏడాది మారుస్తారని, ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేదా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని సీఎం చేస్తారంటూ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ నేత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యల్లో వాస్తవం లేదని కాంగ్రెస్ నేతలు ఖండిస్తున్నారు.

# కొంతకాలంగా యూనివర్సిటీలపై నమ్మకం సన్నగిల్లుతోంది: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్ 2: ప్రజావినికిడి: కొంతకాలంగా యూనివర్సిటీలపై నమ్మకం సన్నగిల్లుతోందని, మళ్లీ విశ్వాసం పెంచేలా పని చేయాలని కొత్త వీసీలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను పూర్తిగా ప్రక్షాళన చేసి దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించాలన్నారు. కొత్తగా నియమితులైన వైస్ ఛాన్సలర్లతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలని వారికి సూచించారు. ఆయా యూనివర్సిటీల్లో ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనానికి అవసరమైతే కన్సల్టెన్సీలను నియమించుకోవాలని అన్నారు. వారి సూచనలతో నివేదిక తయారు చేసుకోవాలన్నారు. ఒత్తిళ్ల ప్రభావంతో వీసీలను నియమించలేదని, ప్రతిభ, సామాజిక సమీకరణాలనే పరిగణలోకి తీసుకుని వీసీలను నియమించామని సీఎం స్పష్టం చేశారు. వీసీలు బాగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. తప్పులు చేస్తే మాత్రం ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

మంచిపని చేయడానికి వైస్ ఛాన్సలర్లకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. గతంలో వీసీలను విద్యార్థులు ఎంతోకాలం గుర్తు పెట్టుకునేవారని, ఇప్పుడు మాత్రం అలాంటి పరిస్థితి లేదన్నారు. విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై దృష్టి పెట్టాలని సూచించారు. అవసరమైతే విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు.

# సాగర్‌లో పర్యాటక శోభ

## శ్రీశైలం వరకు లాంచీ ప్రారంభం



నాగార్జునసాగర్‌నవంబర్ 2: ప్రజావినికిడి: తెలంగాణ ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని కార్తీక మాసం తొలిరోజు శనివారం పర్యాటకశాఖ ప్రారంభించింది. గత ఐదేళ్లుగా ప్లాన్ చేస్తున్నప్పటికీ నాగార్జునసాగర్ డ్యాం లో సరైన మట్టంలో నీటి లభ్యత లేకపోవడం, కరోనా మహమ్మారి తదితర కారణాలవల్ల వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుత వర్షాకాల సీజన్లో విస్తృతస్థాయిలో వర్షాలు పడడం వల్ల కృష్ణానది తీరం వెంట, అటు శ్రీశైలం నుండి ఇటు నాగార్జునసాగర్ డ్యాం వరకు గరిష్ట మట్టంలో నీటి లభ్యత ఉండటం వల్ల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు ఈ బోట్ ప్రయాణాన్ని ప్రారంభించింది. దాదాపు 120 కిలోమీటర్ల దూరం ఉండే ఈ లాంచ్ ప్రయాణానికి మొట్టమొదటి రోజున తెలంగాణ రాష్ట్రం తో పాటు పరిసర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చారు. నాగార్జున సాగర్ నుంచి నందికొండ మీదుగా ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ ప్రాంత అందాలను వీక్షించేలా లాంచీ ప్రయాణానికి పర్యాటక శాఖ శ్రీకారం చుట్టింది. మరొక మార్గంలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ సేవలను కూడా పర్యాటకాభివృద్ధి సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది. కొల్లాపూర్ మండలం సోమశిల తీరంలో 120 మంది ప్రయాణించేలా ఏసీ లాంచీని అధికారులు ప్రారంభించారు. అక్కణ్నుంచి శ్రీశైలం వరకు 120 కిలోమీటర్ల మేర 7 గంటలపాటు ఈ ప్రయాణం ఉంటుంది. లాంచీ ప్రయాణానికి పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1,600గా టికెట్ ధరలు నిర్ణయించారు. నాగార్జునసాగర్ డ్యాంలో నీటి మట్టం 575 అడుగులు ఉన్నంత వరకు, ప్రయాణికుల రద్దీని బట్టి శ్రీశైలానికి లాంచీలు నడపనున్నట్లు పర్యాటకాభివృద్ధి సంస్థ తెలిపింది. శ్రీశైలంలో రూమ్, ట్రాన్స్ పోర్ట్ వంటికి ఎవరికి వారే భరించాల్సి ఉంటుంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 3 నవంబర్ 2024

# డాటా ఎంట్రీ ఆపరేటర్ క్యాడర్ ను వెంటనే అమలు చేయాలి..



ప్రజావినికిడి, (హైదారాబాద్):
వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ఆరోగ్య మిత్రలకు ఇచ్చిన హామీ మేరకు డాటా ఎంట్రీ ఆపరేటర్ క్యాడర్నును వెంటనే అమలు చేయాలని ఆరోగ్యశ్రీ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,సమ్మెను విరమించి 45 రోజులు అయినప్పటికీ తమ సమస్య పరిష్కారం కాకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య మిత్రలు తీవ్రమైన నిరాశకు గురౌవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఆరోగ్య శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని తమ సమస్యను సత్వరమే పరిష్కరించాలని ఆరోగ్యశ్రీ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య ప్రభుత్వాన్ని కోరారు.

# అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి..

## పిల్లలకు ఉన్నత విలువలు నేర్పించాల్సిన భాధ్యత తల్లిదండ్రులదే..



ప్రజావినికిడి,(మెట్టుగూడా):
వికారాబాద్ జిల్లాలో ఎనిమిదవ తరగతి చదువుతున్న మైనర్ బాలికపై అయిదుగురు వ్యక్తులు గంజాయి మత్తులో సామూహిక అత్యాచారం చేయడం అందులో ముగ్గురు మైనర్లు కావడం తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉందని బీజేపీ రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు మత్తుపదార్థాల రహిత తెలంగాణ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక మత్తు పదార్థలా వినియోగం ఎక్కువైందని రాష్ట్రములో శాంతి భద్రతలను అదుపులో ఉంచాల్సిన హెూమ్ శాఖను తనవద్దే ఉంచుకొని శాంతిభద్రతలను గాలికొదిలేసినారని అన్నారు.మైనర్లు మత్తు పదార్థాల బారిన పడకుండా ఉండాలంటే పాఠశాల స్థాయినుండే ధర్మం పట్ల దేశం పట్ల ఎలా మెలగాలో సమాజంలో మహిళల పట్ల ఎలా ప్రవర్తించాలో ఉన్నత విలువలు, నైతిక విలువలతో కూడిన విద్యాభోదన జరగాలన్నారు. అంతేకాకుండా ప్రతి మహిళా చిన్నతనం నుండే తమ తమ కొడుకులకు ఇంటివద్ద కొంత సమయం ఇచ్చి ప్రతి మహిళలో వారి అక్క,చెల్లెలిని చూసేవిధంగా మానవత విలువలను నేర్పించె విదంగా భారతం,భాగవతం, భగవద్గీత లాంటి వాటిని నేర్పించాలని అన్నారు.ఏది ఏమైనా నిందితులను కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నరసింహ అలివేలు ఆంజనేయులు సుజాత మానస విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి పలు ఆహ్వానాలు వినతులు..



ప్రజావినికిడి (కుత్బుల్లాపూర్):
పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నియోజకవర్గ పరిధిలో మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల అడ్డా లో షెడ్డు నిర్మాణానికి సహకరించండి..

### సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
భవన నిర్మాణ కార్మిక సంఘం అస్బెస్టస్ అడ్డా సమస్య పై కూకట్పల్లి డిప్యూటీ కమిషనర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూకట్పల్లి జోన్ పరిధిలో ఉన్న అస్బెస్టస్ కాలనీ కామన్ వద్ద గత 10 సంవత్సరాల నుండి భవన నిర్మాణ కార్మికులు అడ్డగా చేసుకొని ఒక చిన్న షెడ్డును వేసుకొని కార్మికుల సమస్యలు,ప్రతి అమావాస్య రోజు కలుసుకొని సమావేశం నిర్వహించుకుంటున్నారు.షెడ్డు వేసినప్పుడు కేవలం 50మంది కార్మికులు ఉండేవారని నేడు సుమారు 300మంది కార్మికులు ప్రభుత్వం గుర్తింపు పొంది ఉంది ప్రతి అమావాస్యకు వస్తున్నారని వర్షా కాలంలో కార్మికులకు ఇబ్బంది అవుతుందని కావున షెడ్డును పొడగించుకుంటే సమస్య తీరుతుందని కావున మీరు భవన నిర్మాణ కార్మికులకు తగిన సహాయం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం,కూకట్పల్లి ఏఐటీయూసీకార్యదర్శి కృష్ణ,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,అధ్యక్షుడు హరినాథ్,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాగప్ప,బాలాజీ,మోహన్ రావు,యెషోబు,దావీద్ మనోహర్ చారీ తదితరులు పాల్గొన్నారు.




## జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ లో విద్య కమిషన్ పబ్లిక్ హియరింగ్ కార్యక్రమం..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
తెలంగాణ విద్య వ్యవస్థ అభివృద్ధి పై జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ విద్య కమిషన్ పబ్లిక్ హియరింగ్ కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి , జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ బి.ఎమ్ సంతోష్,విద్య కమిషన్ సభ్యులు కందాడి జ్యోత్స్నా శివ రెడ్డి , చారకొండ వెంకటేష్ , పీ.ఎల్ విశ్వేశ్వర్ రావు ఈ కార్యక్రమం లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పాల్గొని పలు సలహాలు సూచనలు తెలియజేసారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సరిత తిరుపతయ్య..

### గద్వాల అభివృద్ధికై పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన..
### - జెడ్పి మాజీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...




ప్రజావినికిడి,(హైదారాబాద్): హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి తో కలిసి జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం వారు సిఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడుతూ చీకట్లను చేధిస్తూ..గద్వాల మార్పును ఆశిస్తూ.. వెలిగిన దీపం జన జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆశిస్తూ,గడిచిన పదేళ్లలో విధ్వంసపు పాలనలో ఉన్న చీకట్లు తొలగి.రాష్ట్రంలో ప్రజాపాలనలో గద్వాల నియోజకవర్గ అభివృద్ధికై సంక్షేమం, అభివృద్ధితో తెలంగాణలో వెలుగులు విరజిమ్మేల కృషి చేయాలని సిఎం ను సరితమ్మ కోరారు..వీరితో పాటు రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క,అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తదితరులు ఉన్నారు.

## అయ్యప్పస్వామి అన్న ప్రసాదాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):శనివారం రోజు మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని అయ్యప్పస్వామి దేవాలయం నందు సత్యప్రియ గురు స్వామి ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద కార్యక్రమం శనివారం రోజు నుండి దాదాపు 45 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,ఆనంతుల రాజిరెడ్డి,జక్కిడి మల్లారెడ్డి,విజయ్ భాస్కర్ రెడ్డి,ప్రసాద్,చైతన్యరాజు,చలపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కుల గణన దేశానికి రోల్ మోడల్ కావాలి..

### కులగణనను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయండి..
### ప్రజాస్వామ్యం పరిణవిల్లేల కులగణన తో ప్రజా ప్రాతినిధ్య రిజర్వేషన్లు:
### ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ఉదయపూర్ డిక్లరేషన్ తో దేశంలో ఎక్కడలేని విధంగా సామాజిక న్యాయం, బహుజనులకు ప్రజాప్రతిని రిజర్వేషన్లను తెలంగాణ రాష్ట్రంలో కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న కుల గణనను ప్రతిష్టాత్మంగా తీసుకొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ డాక్టర్ మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. పిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన సాగినకులగణన,సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి రాజకీయ సమగ్ర ఇంటింటి కులగణన సర్వే మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా స్థాయి సన్నాక కార్యక్రమ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, కూన శ్రీశైలం గౌడ్ సీనియర్ నాయకులు కొలను హనుమంత రెడ్డి,నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ తదితరులన్ని వర్గాల ప్రజలకు ప్రజాప్రతినిధ్యంలో ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమాన ప్రాతినిధ్యం కోసం ఈ సర్వే ఉపయోగపడుతుందని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు.
తెలంగాణ కుల గణన దేశానికి రోల్ మోడల్ కావాలన్నారు.జెడ్పిటిసి చైర్ పర్సన్%ు% మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి,మైనంపల్లి హనుమంత రావు, కూన శ్రీశైలం గౌడ్ మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు కొలన్ హన్మంత్ రెడ్డి, జంగయ్య యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, బండి రమేష్ తదితరులు మాట్లాడుతూ సీఎం చేపట్టిన కులగణన కార్యక్రమాన్ని మహా యజ్ఞంగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు.డాక్టర్ జి. వి.వెన్నెల,డిసిసి అధ్యక్షులు కే.యమ్ ప్రతాప్,టిపిసిసి



ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న శివారెడ్డి,తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యురాలు భవాని, జిల్లా నాయకులు,బ్లాక్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ ఐనాయకులు, ఐఎన్ టి యు సినాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి,ఎంపీ అరుణమ్మలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

ప్రజావినికిడి,(షాద్ నగర్):
హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మని,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డిని, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వశ్వర రెడ్డి,అలాగే ఈటెల రాజేందర్ వారి స్వగృహం లో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వారితో పాటు బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి



శ్రీనివాస్,మోహన్ సింగ్,లష్కర్ నాయక్, పసుల నర్సింహా యాదవ్, బల్వంత్ రెడ్డి,బోయ అశోక్, గడ్డమీది రాజు అత్తపూర్ మహేందర్ రెడ్డి,శ్యామ్



సుందర్ రెడ్డి,మల్ రెడ్డి మహేందర్ రెడ్డి,మిద్దె గణేష్,అనేమోని కృష్ణ, కుమ్మరి మహేష్,తదితరులు ఉన్నారు.

# నీ కుర్చీకే దిక్కు లేదు

## మా గురించి వ్యాఖ్యలా
## ఏలేటి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ మండిపాటు



హైదరాబాద్,నవంబర్ 2: ప్రజావినికిడి:
బిజెపి కార్యాలయంలో ఏలేటి మహేశ్వర రెడ్డికే కుర్చీ లేదని, ఆయన ముందు తన కుర్చీ గురించి చూసుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. కాంగ్రెస్‌లో ఏదో జరిగిపోతుందని అంటూ చేసే వ్యాఖ్యలతో ప్రచారం రాదని గుర్తించాలని అన్నారు. అసలు మహేశ్వర్ రెడ్డికి కాంగ్రెస్ విషయాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మార్చి ఆయన స్థానంలో మరొకరికి సీఎం బాధ్యతలు అప్పగిస్తారంటూ బీజేపీ పక్షనేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. బీజేపీ కార్యాలయంలో మహేశ్వర్ రెడ్డికి కుర్చీనే లేదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటెందన్నారు. ప్రస్తుతం సీఎం ఉండగా కొత్త సీఎం అనే ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. ఈ నెల 6 లేదా 7 వ తేదిన కుల గణనపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల హామీలపై మాట్లాడిన విషయాలను కొందరు వక్రీకరిస్తున్నారని అన్నారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. దేశంలో ఎవరు ఎంత జనాభా ఉంటే అంతే ఫలాలు అందాలని రాహుల్ గాంధీ భావించారని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. కుల గణన పై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని తెలిపారు. కుల గణనపై కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, మేధావుల తో రాహుల్ గాంధీ సమావేశం అవుతారని తెలిపారు. ఈ నెల 5 వ తేదిన బోయిన్ పల్లి ఐడియాలజీ సెంటర్ లో సాయంత్రం 4 గంటలకు రాహుల్ గాంధీ కుల, విద్యార్థి సంఘాల నాయకుల సమావేశం అవుతారని వెల్లడించారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సర్వే లో పాల్గొనాలని టీపీసీసీ చీఫ్ కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఉండగా మళ్ళీ కొత్త సీఎం ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డికి బీజేపీలో కనీస గౌరవం లేదని, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయనకు సీటు కూడా లేదన్నారు. కేంద్రంలో బీజేపీ ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదన్నారు. టీపీసీసీ ఆధ్వర్యంలో ఈనెల 6 లేదా 7వ తేదీన అఖిల పక్ష సమావేశం ఏర్పాటుచేసి కుల గణనతో పాటు అనేక అంశాలపై అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకుంటామన్నారు.

# కుల గణన కు అందరు సహకరించాలి..

## జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు..

### కుల గణనతోనే సామాజిక అసమానతలు తొలగింపు సాధ్యం.. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### శంషాబాద్ లో రంగారెడ్డి జిల్లా డిసిసి ఆధ్వర్యంలో నిర్వహించిన కుల గణన సన్నాహక సమావేశం..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
బీసీ ఎస్సీ,ఎస్టీ,ఇతర వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం సామాజిక,ఆర్థిక, విద్య రాజకీయ అవకాశాలు కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలు చేసేందుకు సర్వే చేయనున్నట్లు రంగారెడ్డి డిసిసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.ఈ సర్వే ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది తెలిపారు.రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన అమలు చేస్తోందన్నారు.షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మాట్లాడుతూ...ఎన్నో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు మారినా కానీ వెనుకబడిన తరగతుల ప్రజల స్థితిగతులు మాత్రం మారలేదు అని పేర్కొన్నారు. జోడో యాత్రలో భాగంగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి దేశంలో ఉన్న ప్రజల యొక్క అవసరాలను,వారి కష్టాలను తెలుసుకొని సములన మార్పుకు కృషి చేస్తున్నారు అని తెలిపారు.అందులో భాగంగా తెలంగాణ లో కుల గణన చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం శాసన సభ్యుడు మల్ రెడ్డి రంగారెడ్డి,జిల్లా డిసిసి అధ్యక్షులు,ఎఫ్ యూ డిఐడిసి చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితా రెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా, మండల స్థాయి నాయకులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు..

# శ్రీశైలమల్లన్న ఆలయంలో ప్రారంభమైన కార్తీక మాసోత్సవాలు



శ్రీశైలంవంబర్ 2: ప్రజావినికిడి:
అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన శ్రీశైల మల్లన్న ఆలయంలో కార్తీక మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం నుంచి డిసెంబర్ 1 వరకు కార్తీక మాసోత్సవాలను నిర్వహించనున్నారు. ఆధ్యాత్మికంగా దివ్యమైనదిగా భావించే ఈ మాసంలో మల్లికార్జున స్వామివారి దర్శనానికి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఈనేపథ్యంలో నెల రోజులపాటు గర్భాలయ దర్శనాలను అధికారులు నిలిపివేశారు. అదేవిధంగా శని, ఆది, సోమవారాల్లో మలన్న స్పర్శదర్శనాన్ని కూడా బంద్ చేశారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు సామూహిక అభిషేకాలు, స్పర్శ దర్శనాలు యధావిధిగా కొనసాగుతాయి. కార్తికమాసంలో దీపాలు వెలిగించడాన్ని భక్తులు శుభప్రదంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో ఆలయ ఉత్తర మాఢ వీధుల్లో మట్టి దీపాలు వెలిగించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. కార్తీకమాస పర్వదినాలు, సెలవు రోజులలో భక్తుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉంది. కావున భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీక మాసమంతా కూడా గర్భాలయ ఆర్జిత అభిషేకాలను పూర్తిగా నిలిపివేశారు. అలాగే కార్తీకమాస రద్దీ రోజులలో అనగా శని, ఆది, సోమ వారాలు శుద్ధ ఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు ( కార్తీకమాసంలో మొత్తం 16 రోజులు) స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలిపివేశారు. ఈ రద్దీ రోజుల్లో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలిపివేశారు. కార్తీకమాసంలో ఉచిత స్పర్శదర్శనం తాత్కాలికంగా రద్దు చేశారు. సాధారణ రోజుల్లో రోజుకు మూడు విడతలుగా స్పర్శదర్శనం, మూడు విడతలుగా సామూహిక ఆర్జిత అభిషేకాలకు అవకాశం కల్పించబడుతుంది. కాగా భక్తులు స్పర్శదర్శనం టికెట్లను, ఆర్జిత అభిషేకాల టికెట్లను ఆన్‌లైన్‌లో మాత్రమే పొందవలసి ఉంటుంది. ఇప్పటికే నవంబర్ నెల టికెట్ల కోటాను దేవస్థానం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరిగింది. టికెట్ల లభ్యతను బట్టి ప్రారంభ సమయానికి కంటే ఒక గంట ముందు వరకు కూడా భక్తులు ఆన్‌లైన్ ద్వారా టికెట్లను పొందే అవకాశం కల్పించబడింది. టికెట్లను . వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చు లేదా ఆండ్రాయిడ్ మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకుని కూడా టికెట్లు పొందవచ్చు.

# బీసీ రిజర్వేషన్లను 50శాతానికి పెంచాలి

### భవిష్యత్ కార్యాచరణపై 5న మేధోమథన సదస్సు
### జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య


హైదరాబాద్,నవంబర్ 2: ప్రజావినికిడి:
పార్లమెంట్‌లో బీసీ బిల్లును ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీల రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని మాజీ రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య డిమాండ్ చేశారు.
కాచిగూడలోని అభినందన్ హెూటల్‌లో శనివారం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, సుధాకర్ ఆధ్వర్యంలో బీసీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతమున్న 12 బీసీ కుల ఫెడరేషన్లను బీసీ



కార్పొరేషన్లుగా మార్చాలని పేర్కొన్నారు. రూ.5వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను మంజూరు చేయాలని, సబ్సిడీ రుణం రూ.10లక్షలు ఇవ్వాలని, బీసీ విద్యార్థుల ఫీజులను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. 295 బీసీ కాలేజ్ హాస్టళ్లు, 321 గురుకుల పాఠశాలలకు సొంత భవనాలను నిర్మించాలని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి, విద్యాభివృద్ధికి పథకాలను అమలు చేయాలని తెలిపారు. బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా 'బీసీ యాక్టు'ను తీసుకురావాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ కార్యాచరణపై 5న బీసీల మేధోమథన సదస్సును నిర్వహించనున్నట్టు వెల్లడించారు. బీసీ మేధావులు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు సత్యం, రాజేందర్, నందగోపాల్, అనంతయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

# సదర్ పండుగకు ఆహ్వానం.



ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లో జరిగే సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలనీ యాదవ్ సదర్ ఉత్సవాల కమిటీ వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సదర్ ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లకు సదర్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఇందులో డంగు శ్రీనివాస్ యాదవ్, నడికుడా యాదగిరి యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల సంస్కృతి, సాంప్రదాయాలను, భక్తిశ్రద్ధలతో జరుపుకొనే పండుగ సదర్ పండుగ అని అన్నారు. ప్రతి సంవత్సరం దీపావళి పండుగ తరువాత జరిగే ఈ సదర్ ఉత్సవాలను షాద్ నగర్ నియోజకవర్గం నుండి పెద్దఎత్తున యాదవులు ప్రజలు పాల్గొని సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలనీ కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏవీ

### సన్నవడ్లకే బోనస్ ఇస్తామనడం సరికాదు
### బీజేపీ నేత యెండల లక్ష్మీ నారాయణ



హైదరాబాద్,నవంబర్ 2: ప్రజావినికిడి:
రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడు అధికారంలోకి వచ్చినాక కేవలం సన్నవడ్లకే బోనస్ ఇస్తామంటోందని బీజేపీ నేత యెండల లక్ష్మీ నారాయణ అన్నారు. నాంపల్లిలోని బీజేపీ ఆఫీస్ లో మాట్లాడుతూ.. 'ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. మిల్లర్స్ బ్యాంక్ గ్యారెంటీలతో కొనుగోలు చేపిస్తామన్నారు. ఆ ప్రక్రియ జరగాలి అంటే నెల రోజులు పడుతుంది. అప్పటి లోపు రైతులు ఎంతోకొంతకు అమ్ముకుంటారు. కాంగ్రెస్ నేతలు ఎప్పుడు ఏదో అంశంతో సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు. ఇప్పుడు మూసిలో భారీ గాంధీ విగ్రహం పెడుతాం అంటున్నారు.పెడితే పెట్టారు కానీ .. రైతులు మాత్రం మావడ్లు కొనుగోలు చేయండి అంటున్నారు' అని లక్ష్మీ నారాయణ అన్నారు. ఇక పార్టీ రాజ్యాంగం ప్రకారం ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ఉంటదని యెండల లక్ష్మీ నారాయణ తెలిపారు. ఈ నెల 7వ తేదీన సంస్థాగత ఎన్నికల నిర్వహణపై వర్క్ షాప్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరవుతారని వివరించారు. సంస్థాగత ఎన్నికలు కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ బీజేపీ అని చెప్పారు. పోలింగ్ బూత్ నుండి మొదలు పెట్టి మండల, జిల్లా, రాష్ట్ర ఆతరువాత జాతీయ స్థాయి వరకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని, బీజేపీ జాతీయ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా లక్ష్మణ్ ఉన్నారని వెల్లడించారు. సంస్థాగతంగా 33 జిల్లాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల అధికారులను నియమించామని వివరించారు. ఈనెల 8 , 10 వ తేదీల్లో జిల్లా వర్కుషాప్ లు, 11 నుండి 14 వరకు మండల ఎన్నికల వర్కుషాప్ లు ఉంటాయన్నారు..

# హైకోర్టు ఉత్తర్వుల మేరకే కులగణన

### కులగణనతో బీసీల్లో పెనుమార్పులు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



కరీంనగర్,నవంబర్ 2: ప్రజావినికిడి:
కులగణనతో బీసీల్లో పెనుమార్పులు రాబోతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ, హైకోర్టు ఉత్తర్వుల మేరకే కులగణన చేస్తున్నామని చెప్పారు. స్థానిక సంస్థలు, ఇతర రంగాల రిజర్వేషన్లపై ఆలోచన చేస్తున్నామని, డిసెంబర్?లో సర్వే నివేదికను ప్రభుత్వం ముందు ఉంచుతామని తెలిపారు. కులగణనపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. బీసీ కమిషన్ ఏర్పాటును హైకోర్టు తప్పుబట్టలేదని.. డెడికేషన్ కమిటీ వేయాలని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సకల జనుల సర్వేను చేపట్టి కనీసం రిపోర్టును కూడా బయటపెట్టలేదని ఎద్దేవా చేశారు.హైకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో కులగణన జరుగుతోందని స్పష్టం చేశారు. సర్వే విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు, అయోమయం అక్కర్లేదని అన్నారు. అందరూ సర్వేకు సహకరించాలని పొన్నం పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో క్రమంగా పెరుగుతున్న చలి

హైదరాబాద్,నవంబర్ 2: ప్రజావినికిడి:: తెలంగాణలో క్రమంగా చలి ప్రభావం మొదలైంది. దీపావళికే తీవ్ర చలి ఉండాల్సి ఉండగా కొంత ఆలస్యంగా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి. ఇలా చలి తీవ్రతను పెంచుతున్నాయి. చలి ప్రభావంతో జనం గజగజ వణుకుతున్నారు. ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతుండటంతో చలి తీవ్రత పెరుగుదలకు కారణమైంది. సాయంత్రం ఆరు గంటలు అయ్యిందంటే ప్రజలు చలికి ఇళ్ల తలుపులు మూసుకుంటున్నారు. మళ్లీ ఉదయం ఎనిమిది గంటలు అయితేగానీ తలుపులు తీయడం లేదు. అప్పటి వరకు రోడ్లు కూడా నిర్మానుష్యంగా మారుతున్నాయి. చలి తీవ్రతకు చిన్నపిల్లలు, వృద్ధులు, బస్టాండ్లు, రహదారులపై యాచకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లే జనం, పాల వ్యాపారులు, పేపర్ బాయ్స్, మునిసిపల్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పనులు, అవసరాల రీత్యా తెల్లవారుజామున ద్విచక్ర వాహనాలపై తిరిగేవారు అవస్థలు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చలిమంటలు కాచుకుంటున్నారు. సంక్రాంతి, శివరాత్రి ముగిసేవరకు చలి తీవ్రత తీవ్రంగా ఉండనుంది.

## ప్రైవేట్ పాఠశాలలో బాలుడు అనుమానాస్పద మృతి

సంగారెడ్డి,నవంబర్ 2: ప్రజావినికిడి:జహీరాబాద్‌లోని ప్రైవేట్ పాఠశాలలో ఓ బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పాఠశాల వసతి గృహంలో బాలుడి (12) మృతదేహాన్ని గుర్తించారు. అతడి తల, పెదవులు, కనుబొమ్మలపై గాయాలున్నాయి. హాస్టల్‌లోని మంచంపై నుంచి పడి మృతి చెందాడని పాఠశాల యాజమాన్యం చెబుతోంది. జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థి మృతిపై తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనల్లో విద్యార్థి సంఘాలు కూడా పాల్గొన్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

## పాలమాకుల గురుకుల పాఠశాల విద్యార్థులకు

# అండగా సిద్దురెడ్డి



- పాలమాకుల గురుకుల పాఠశాలను దేవాలయంలా మార్పులు
- ప్రభుత్వ అనుమతులతో గురుకుల పాఠశాలకు మౌలిక వసతులు..
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు..
- డ్రింకింగ్ వాటర్ బాత్ రూమ్స్ క్లాస్ రూమ్స్ ఇలా అన్ని వసతులు..
- ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల కోసం దాతలు ముందుకు రావాలి..
- అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న సిద్దు రెడ్డి సేవలు..
- సొంత నిధులతో పాఠశాలను పూర్తిగా మార్పులు చేస్తూ సిద్దు రెడ్డి..
- కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో జరుగుతున్న మౌలిక వసతులను
- పరిశీలించిన ప్రముఖ వ్యాపారవేత్త సిద్దు రెడ్డి..





**ప్రజావినికిడి, (శంషాబాద్):నవంబర్ 02:** ప్రభుత్వ పాఠశాల, గురుకుల పాఠశాల ఏదైనా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కోసం ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి దాతలు ముందుకు రావాలని ప్రముఖ వ్యాపారవేత్త సిద్దు రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం పాలమాకుల గ్రామంలో పాలమాకుల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు అండగా నిలుస్తూ అందరికీ ఆదర్శంగా సిద్దు రెడ్డి నిలిచారు. పాలమాకుల గురుకుల పాఠశాలలో విద్యార్థులు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వారి అనుమతితో పాలమాకుల గురుకుల పాఠశాలను ఒక దేవాలయం లాగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కోసం సిద్దు రెడ్డి తన సొంత నిధులతో పాఠశాలను పూర్తిగా మార్పులు చేస్తున్నారు.



పాఠశాలలో బాత్రూమ్స్,డ్రింకింగ్ వాటర్,పాఠశాలకు పెయింటింగ్,తరగతి గదులు లైట్లు, కంప్యూటర్లు పాఠశాలలో ప్రతి ఒక్క సమస్య లేకుండా తన సొంత నిధులతో అన్ని అంగులతో నూతన గురుకుల పాఠశాల విధంగా మార్పులు చేయడం అదేవిధంగా విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చిన ఒక అన్నగా ఉంటానని అన్నారు విద్యార్థులకు భరోసా ఇస్తున్నారు.

ఇందులో భాగంగా శనివారం నాడు పాలమాకుల కస్తూర్బా గురుకుల పాఠశాలలో జరుగుతున్న మౌలిక వసతుల పనులను స్వయంగా సిద్దు రెడ్డి వచ్చి పరిశీలించారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,నేను చేస్తున్న సేవలు కొంతమంది నన్ను ఆదర్శంగా తీసుకుంటే నా మాదిరిగా ప్రభుత్వ పాఠశాలను ఉన్న సమస్యలు తీర్చడానికి కొంతమంది దాతలు ముందుకు వచ్చి ఆ సమస్యలు పరిష్కారం చేసే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు.మనం ఏదో విధంగా ఎన్నో ఖర్చులు చేస్తూ ఉంటాం ప్రతిరోజు సామాజిక బాధ్యత అనుకోని కచ్చితంగా తమకు తోచిన విధంగా ప్రభుత్వ పాఠశాలలో ఎక్కడో ఒక చోట తమకు తోచిన సహాయంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. శంషాబాద్ మండల కేంద్రంలో ఉన్న ప్రతి పాఠశాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.ముందుగా పాలమాకులలో ఉన్న గురుకుల పాఠశాలను అన్ని అంగులతో అభివృద్ధి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడానికి తన వంతు కృషి చేస్తున్నానని సిద్దు రెడ్డి అన్నారు.సిద్దు రెడ్డి చేస్తున్న సేవలకు గాను విద్యార్థులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవ చేసే మానవత్వం ఉన్నవారు చాలా అరుదుగా ఉంటారని ఇలాంటివారు పాలమాకుల గురుకుల పాఠశాల ఎంచుకొని అభివృద్ధి చేయడం నిజంగా సంతోషించదగ్గ విషయం అని పాఠశాల విద్యార్థులు ఒక అన్నగా మాకు అండగా నిలవడం మాకు చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు అన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయడానికి ముందుకు రావాలని సిద్దు రెడ్డి కోరారు. సిద్దు రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలుస్తూ విద్యార్థులకు అన్ని తానై ఒక అన్నగా అండగా నిలవడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.

**విద్యార్థులతో దీపావళి సంబరాలు**


అనంతరం సిద్దు రెడ్డి విద్యార్థులకు దీపావళి పండుగ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి అనంతరం విద్యార్థులతో కలిసి టపాకాయలు కాల్చి సంబరాలు నిర్వహించారు.విద్యార్థులు ఆనందం సంతోషం వ్యక్తం చేశారు.

---

# తారాస్థాయికి అమెరికా అధ్యక్ష ఎన్నికలు


**జాతీయ అందర్జాతీయ పరిణామాలపై ప్రకటనలు -పోటాపోటీగా విమర్శలతో పదునెక్కుతున్న ప్రచారం**

నవంబర్ 2: ప్రజావినికిడి: అమెరికా అధ్యక్ష ఎన్నికలు తారాస్తాయికి చేరుకున్నాయి. మరి కొద్ద ఇరోజుల్లో ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ప్రధాన అభ్యర్థులు ట్రంప్, కమలా హారిస్ ప్రచారం ఉధృతం చేశారు. తాజాగా దేశ ఆర్థిక విధానాలపై ప్రకటనలు చేస్తున్నారు. విదేవాంగ విధానంపైనా మాట్లాడు తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తాను విజయం సాధించి అధికారంలోకి వస్తే దేశంలో సరికొత్త ఆర్థిక అద్భుతాన్ని సృష్టిస్తానని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మిచిగాన్‌లోని డెట్రాయిట్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో ఆయన మాట్లాడుతూ డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ ఆర్థిక విధానాల్లో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఆమె విఫల ఆర్థిక అజెండా కారణంగా ఇటీవలే ప్రైవేటురంగంలో 30 వేల ఉద్యోగాలు తుడిచిపెట్టుకుపోయాయన్నారు. తయారీరంగంలోనూ దాదాపు 50వేల ఉద్యోగాలు కోల్పోయామని పేర్కొన్నారు. హారిస్ అధికారంలోకి వస్తే ఆర్థికవ్యవస్థ విపత్తులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. 'హారిస్ విధానాలు దేశాన్ని నాశనం చేసేలా ఉన్నాయి. వాటివల్ల అమెరికన్ కార్మికులు మునిగిపోతున్నారు. ఆమె ఒక రాడికల్ లెఫ్ట్



మార్క్సిస్ట్, ఎఐఇని రద్దు చేస్తానని, మీ తుపాకులు జప్తు చేస్తానని ప్రతిజ్ఞ చేసింది. కాని నేను మాత్రం దేశంలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని అంతం చేస్తానని, పన్నులు తగ్గిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వేలకొద్దీ కర్మాగారాలను అభివృద్ధి చేస్తాను. నా పాలనలో హింసాత్మక నేరాలు జరగకుండా అణచివేస్తాను' అని పేర్కొన్నారు. దేశ సమస్యలే కాకుండా ప్రపంచదేశాల పరిస్థితులను నిరంతరం గమనిస్తుంటానని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నివారించడానికి, రష్యా- ఉక్రెయిన్‌కు మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నిస్తానన్నారు. మూడో ప్రపంచయుద్ధం రాకుండా నిరోధిస్తానని హామీ ఇచ్చారు. అమెరికా సైన్యాన్ని బలోపేతం చేయడానికి, ఆధునికీకరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద క్షిపణి రక్షణ కవచాన్ని నిర్మిస్తామన్నారు. పిల్లలు, యువతకు దేశాన్ని, మన చరిత్రను, జెండాను గౌరవించడం నేర్పిస్తానన్నారు. జెండాను అగౌరవపరిచినవారికి ఒక ఏడాది జైలు శిక్ష విధిస్తానని పేర్కొన్నారు. దేశ పౌరుల మతపరమైన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరిస్తానన్నారు. దేశ సరిహద్దులను కాపాడుకుంటూ అక్రమ వలసలను నివారిస్తామని ట్రంప్ అన్నారు. ఇకపోతే ట్రంప్ విధానాలను కమలా ఎండగుడుతున్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా ప్రజల్లో విద్వేషాలు రేకెత్తిస్తున్నారని డెమోక్రాటిక్ అభ్యర్థి కమలాహారిస్ అన్నారు. అమెరికాకు ట్రంప్ కంటే మెరుగైన అధ్యక్షుడు అవసరమని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇక్కడి ప్రజల పాత్ర, బాధ్యతలను అర్థం చేసుకొనే వ్యక్తి వారికి కావాలని, ప్రపంచానికే ఆదర్శంగా కనిపించే నాయకుడు అమెరికా అధ్యక్షుడిగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. కానీ ట్రంప్ అమెరికన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కాకుండా తన రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకారం తీర్చుకోవడంపై దృష్టిపెడతారని హారిస్ అన్నారు.

## జగన్ కేసుల వ్యవహారం బీజేపీ చేతిలో ఉంది: సీపీఐ నారాయణ



హైదరాబాద్,నవంబర్ 2: ప్రజావినికిడి: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కేసుల వ్యవహారం కేంద్రం చేతుల్లోనే ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపించారు. జగన్ అక్రమాస్తుల కేసు 11 ఏళ్లుగా తేలలేదు కాబట్టే ఇప్పుడు ఆస్తుల పంచాయితీ వచ్చిందని నారాయణ ఆరోపించారు. ఢిల్లీ వేదికగా నారాయణ మీడియాతో మాట్లాడారు. జగన్ అక్రమస్తుల కేసును మోదీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని అన్నారు. అప్పుడు అన్నా చెల్లెళ్ల పంచాయితీ కూడా తేలిపోతుందని చెప్పారు. 11 ఏళ్ల నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారని గుర్తుచేశారు. ఆయన కోర్టుకు కూడా వెళ్లడం లేదని విమర్శించారు. మాయల పకిర్ ప్రాణం పక్షిలో ఉన్నట్లుగా జగన్ కేసుల వ్యవహారం బీజేపీ చేతిలో ఉందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారం చేయకుండా రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. తమిళనాడు, కేరళ, ఢిల్లీ రాష్ట్రాలను లెఫ్ట్ నెంట్ గవర్నర్ల ద్వారా ఇబ్బందులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. సమాఖ్య వ్యవస్థను దెబ్బ తీసేలా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఒక దేశం ఒకే ఎన్నిక అనేది దేశనికి మంచిది కాదని అన్నారు. అధికారం కోసం దేశం వినాశనమైనా పరవాలేదని అనేలా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రాంతీయ పార్టీలు బలేపడేకొద్ది జాతీయ పార్టీలు నష్టపోతున్నాయని అన్నారు. సీపీఐ ప్రజా క్షేత్రంలో ఎదురీదుతుందని చెప్పారు. సీపీఐ క్షేత్ర స్థాయిలో బలపడటానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. జార?ండ్‌లో సీపీఐ పార్టీ 9 సీట్లలో సొంతగా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. మహారాష్ట్రలో ఇండియా కూటమి పొత్తులో భాగంగా ఒక స్థానంలో పోటీ చేస్తుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ కాంగ్రెస్ రాష్ట్రాలను విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు. అధికారం కోసం సౌత్, నార్త్ అని బీజేపీ ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అన్ని సక్రమంగా ఉన్నాయా అని ప్రశ్నించారు. మూసీ నది ప్రక్షాళనను వ్యతిరేకిస్తే హైదరాబాద్‌కు ద్రోహం చేయడమేనని అన్నారు. మూసీ ప్రక్షాళన విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు పోటా పోటీగా పోరాటం చేస్తున్నాయని సీపీఐ నారాయణ పేర్కొన్నారు.

.................................................................

# కులగణన పేరిట సర్కారు మోసం

**చట్ట సవరణ లేకుండా సెన్సెస్ ఎలా?**

**రాహుల్ జోక్యం చేసుకోవాలి: దాసోజు శ్రవణ్**

హైదరాబాద్,నవంబర్ 2: ప్రజావినికిడి: రాష్ట్ర జనాభాలో 95 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కులగణన పేరిట రేవంత్ సర్కారు మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శించారు. రాహుల్‌ను అడ్డంపెట్టుకొని రేవంత్ బీసీల గొంతు కోస్తున్నారని విరుచుకుపడ్డారు. చట్ట ప్రకారం సెన్సెస్ చేసే బాధ్యత కేంద్రానిదేనని, ఈ విషయంలో రాష్ట్రాలకు అధికారంలేదని చెప్పారు. డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం ఎంతవరకు కరెక్ట్ అని నిలదీశారు. కులగణనకు సంబంధించి సర్కారు జారీ చేసిన 199 జీవోపై ఎవరైనా కోర్టుకెళ్తే కొట్టేసే ప్రమాదం ఉంటుందని చెప్పారు. శనివారం ఆయన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. క్యాస్ట్ సెన్సెస్‌పై హైకోర్టు ఆదేశాలు అందలేదని బీసీ కమిషన్ చైర్మన్ చెప్పడం దుర్మార్గమని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన కమిషన్ రేవంత్ చెప్పుచేతల్లో పనిచేయడం బాధాకరమని పేర్కొన్నారు.

డెడికేటెడ్ కమిషన్ వేయాలని రామచందర్‌రావు నేతృత్వంలోని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పుడు హైకోర్టు ఆదేశాలు అందలేదని చెప్తున్నవారు ఆ తీర్పునైనా




చదువుకోవాలని హితవుపలికారు. కులగణనపై సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే అఖిలపక్షాన్ని పిలవాలని, తమిళనాడు తరహాలో కమిషన్‌కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న రాష్ట్రానికి వస్తున్న రాహుల్‌గాంధీ స్పందించి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.

## తిరుపతి జిల్లా వడమాలపేటలో మూడేళ్ల బాలికపై అత్యాచారం

తిరుపతినవంబర్ 2: ప్రజావినికిడి: తిరుపతి జిల్లా వడమాలపేటలో మూడేళ్ల బాలికపై అత్యాచారం జరిగింది. వరుసకు మామ అయ్యే యువకుడు బాలికకు చాకెట్లు ఆశచూపి దారుణానికి పాల్పడ్డాడు. నిన్న సాయంత్రం గ్రామంలోని స్కూల్ సమీపంలోకి తీసుకెళ్లి ఆ చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి ఆమెను చంపివేశాడు. తమ కూతురు కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ ప్రారంభించారు. అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు శనివారం వెల్లడించారు. క్లూస్‌ను సేకరించి నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. బాలిక మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించామని వెల్లడించారు. కేసును ఫాస్ట్ ట్రాక్‌కోర్టులో గాని, ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాగా ఈ ఘటనపై సీఎం చంద్రబాబు, హోం మంత్రి అనిత స్పందించారు. ఈ సందర్భంగా ఘటనపై వారు విచారం వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, చిన్నారి కుటుంబానికి రూ. 10 లక్షలు అందజేయాలని కలెక్టర్‌ను సీఎం ఆదేశించారు.

# రింగ్ మాస్టర్ వచ్చేశాడు

## మట్కా ట్రైలర్ రిలీజ్

## 14న ప్రేక్షకుల ముందుకు రానున్న మూవీ




మెగా హీరో వరుణ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం మట్కా . పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా ఈ ట్రైలర్‌ను పంచుకున్నారు. "సర్కస్‌లో జోకర్‌ను చూసి జనం అంతా నవ్వుతారు చప్పట్లు కొడతారు. కానీ ఒక చిన్న కర్ర పట్టుకుని అదే సర్కస్‌లో పులులను, సింహాలను ఆడించేవాడు ఒకడు ఉంటాడు. అలాంటోడే వీడు రింగ్ మాస్టర్". అంటూ మాస్ ఎలివేషన్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఇక ట్రైలర్ చూస్తే.. గ్యాంబ్లింగ్ నేపథ్యంలో రాబోతున్నట్లు తెలుస్తుండగా.. వరుణ్‌తేజ్ 'వాసు' అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. 1958-1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సం'ఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

# 'క' చిత్రానికి సీక్వెల్ ప్లాన్ చేస్తున్నాం

## : కిరణ్ అబ్బవరం

'క' విజయం తన గౌరవం పెంచిందని చెప్పిన కిరణ్ 'క' చిత్రం విజయంపై హీరో కిరణ్ అబ్బవరం స్పందించాడు. "ఈ సినిమా నాకు సక్సెస్‌తో పాటు గౌరవాన్ని తీసుకొచ్చింది. ఈ సినిమాను అందరూ ఓన్ చేసుకున్నారు. హిట్ కొట్టాడు అనకుండా అందరూ హిట్ కొట్టేశాము అంటున్నారు" అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. ఆయన నటించిన తాజా చిత్రం 'క'. దర్శక ద్వయం సుజీత్, సందీప్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మించారు. నయన్ సారిక, తన్వీరామ్ హీరోయిన్లు. వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేశారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రానికి ప్రేక్షకుల నుండి అనూహ్యమైన స్పందన వస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో హీరో కిరణ్ అబ్బవరం పై విధంగా స్పందించాడు.




ఇంకా ఆయన మాట్లాడుతూ " నన్ను గతంలో పక్కింటి కుర్రాడి ఇమేజ్ తో ప్రేక్షకులు చూశారు. ఇప్పుడు మన ఇంటి అబ్బాయి అని అంటున్నారు. సినిమా టికెట్స్ కావాలని, దొరకటం లేదని, థియేటర్స్ పెంచాలని అడుగుతుంటే ఆనందంగా వుంది. ఈ నెల 8వ తేదీన మలయాళంలో కూడా 'క' సినిమాను విడుదల చేస్తున్నాం. అందరూ కుటుంబ సమేతంగా చిత్రాన్ని చూడటం ఆనందంగా ఉంది. అన్నిచోట్లా హౌస్ ఫుల్స్ కనిపించడం సంతోషంగా ఉంది. ఈ ట్రెండ్ ప్రీమియర్స్ నుంచే మొదలైంది. 'క' సినిమా విజయం నాకు ఈ గౌరవాన్ని తీసుకొచ్చింది. ఈ విజయం నాలో బాధ్యతను పెంచింది. 'క' సినిమాకు సీక్వెల్ చేస్తాం. అది కూడా కృష్ణగిరి ఊరి ప్రత్యేకతలతో ఉంటుంది" అన్నారు. ఈ చిత్రాన్ని తన దగ్గరకు తీసుకొచ్చినప్పుడు ఈ సినిమా ఏదో మ్యాజిక్ చేయబోతుందనే విషయాన్ని హీరో కిరణ్ తనకు ముందే చెప్పాడని, ఈ సినిమాతో మనం వంద కోట్లు కొడుతున్నామని కిరణ్ అన్నాడని వంశీ నందిపాటి తెలిపారు.

నిర్మాత చింతా గోపాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ "ఈ సినిమా చిత్రీకరణ సమయంలో గీత గోవిందంలో విజయ్ దేవరకొండలా కిరణ్ ఎక్కువగా మాట్లాడుతుంటే నేను మాత్రం రష్మికలా చాలా తక్కువగా మాట్లాడేవాడిని. ఆ రోజులు గుర్తుచేసుకుంటే ఆనందంగా ఉంది. త్వరలోనే 'క' సీక్వెల్ వివరాలు తెలియజేస్తాం" అన్నారు.

# పుష్ప-2లో ఐటెమ్‌సాంగ్‌కు శ్రీలీల కన్‌ఫర్మ్?

అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో రూపొందుతున్న మోస్ట్ క్రేజీయస్ట్ ఫిలిం 'పుష్ప-2 ది రూల్'. ఈ చిత్రం గురించి ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'పుష్ప ది రైజ్' సంచలన విజయం సాధించడమే ఇందుకు కారణం. పుష్పరాజ్‌గా అల్లు అర్జున్ నటనకు, తగ్గేదేలే అనే ఆయన మేనరిజంకు అందరూ ఫిదా అయిపోయారు. గత రెండేళ్లుగా చిత్రీకరణ జరుపుకుంటోన్న 'పుష్ప ది రూల్' చిత్రం ఈ డిసెంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశలో ఉన్న ఈ చిత్రం మరోవైపు నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా 'పుష్ప ది రైజ్' చిత్రంలో అల్లు అర్జున్-సమంతల మీద తెరకెక్కించిన ఊ... అంటావా... మామా ఊఊ అంటావా మామా అనే ఐటెమ్‌సాంగ్ ఎంతటి పాప్యులర్ అయ్యిందో అందరికి తెలిసిందే. సాధారణంగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కించే ప్రతి సినిమాలో ఐటెమ్ సాంగ్ ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఇప్పుడు తాజాగా పుష్ప-2 ది రూల్‌లో ఓ ఐటెమ్‌సాంగ్ ఉంది. అయితే ఈ సాంగ్‌లో అల్లు అర్జున్‌తో నర్తించబోయే హీరోయిన్ ఎవరనే విషయంపై గత కొంత కాలంగా చాలా పేర్లు వినిపించాయి. అయితే విశ్వసనీయ సమాచారం ప్రకారం పుష్ప-2 ది రూల్‌లో ప్రత్యేకగీతంలో అల్లు అర్జున్‌తో కలిసి నర్తించేందుకు శ్రీలీల గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. త్వరలోనే అల్లు అర్జున్, శ్రీలీలపై ఈ ఐటెమ్‌సాంగ్‌ను చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక డ్యాన్సుల విషయంలో హీరో అల్లు అర్జున్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు ఆయనకు తోడుగా డ్యాన్సుల విషయంలో ఓ స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న కథానాయిక శ్రీలీల కాంబోలో ఓ సాంగ్ ఉంటుందంటే ఆ సాంగ్ ఎంతటి ఎనర్జీతో వుంటుందో ఊహించుకోవచ్చు. దేవి శ్రీ ప్రసాద్ తనదైన శైలిలో మాస్ బాణీలను సమాకూర్చగా, చంద్రబోస్ ఈ ఐటెమ్‌సాంగ్‌కు సాహిత్యం అందిస్తున్నాడు.



# ఆ బెదిరింపులు నిజమే..!

## అండర్ వరల్డ్ డాన్ దావుద్ ఇబ్రహీంని ఉద్దేశించి బాలీవుడ్ హీరో సల్మాన్‌ఖాన్ మాజీ ప్రేయసి సోమీ అలీ



అండర్‌వరల్డ్ నుంచి సల్మాన్‌కు గతంలో బెదిరింపులు వచ్చాయని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు. "నేను బాలీవుడ్‌లో వర్క్ చేసిన సమయంలో దావుద్ ఇబ్రహీం, చోటా షకీల్ గురించి చాలామంది నటీనటులు మాట్లాడుకోవడం విన్నాను. వీరిలో ఎవరూ ప్రత్యక్షంగా మాట్లాడుకునేవారు కాదు. 'అండర్ వరల్డ్' అని కోడ్ లాంగ్వేజ్‌లో మాట్లాడుకునేవారు. సల్మాన్‌తో కలిసి గ్యాలెక్సీ నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు ఓసారి అండర్‌వరల్డ్ నుంచి బెదిరింపు కాల్ వచ్చింది. ఫోన్ ఎవరు చేశారో తెలియదు కానీ.. అతడు మాత్రం బెదిరింపులకు పాల్పడ్డాడు. 'సల్మాన్‌కు చెప్పు.. ఆయన ప్రియురాలిని మేము కిడ్నాప్ చేయనున్నామని" అన్నారు. అతడి మాటలతో నాకెంతో భయం కలిగింది. వెంటనే ఆ విషయాన్ని సల్మాన్‌కు చెప్పాను. ఆయన కూడా కంగారుపడ్డారు. పరిస్థితులు చక్కబడేలా చేశారు. ఆ ఫోన్ చేసిన వ్యక్తి ఎవరో తెలుసుకుందామని ఎన్నోసార్లు ప్రయత్నించా. సల్మాన్‌నూ అడిగా. 'ఈ విషయాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది' అని ఆయన చెప్పారు" అని సోమీ అలీ తెలిపారు. సోమీ అలీ బాలీవుడ్‌లో 'ఆందోళన్', 'మాఫియా' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. సల్మాన్‌ఖాన్ - సోమీ అలీ ప్రధాన పాత్రల్లో గతంలో ఓ చిత్రాన్ని ప్రకటించారు. చిత్రీకరణ దశలో ఉండగానే ఈ సినిమా ఆగిపోయింది. ఈ సినిమా షూటింగ్ సమయంలోనే సోమీ - సల్మాన్ ప్రేమలో పడినట్లు అప్పట్లో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ విషయంపై ఓ సందర్భంలో సోమీ స్పందిస్తూ 'సల్మాన్ అంటే నాకెంతో ఇష్టం. సల్మాన్‌కు నా ప్రేమను తెలియజేశా' అని చెప్పారు. కారణాలు తెలీదు కానీ వీరిద్దరూ కొన్నాళ్లకు దూరమయ్యారు.

# 'ధూం ధాం' మూవీ.. ట్రైలర్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా ధూం ధాం మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. మంచి ఎంటర్టైనర్ గా సాయి కిషోర్ మచ్చ దర్శకత్వం వహిస్తుండగా.. ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ తో రూపొందిస్తున్నారు. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే అని పనులు పూర్తి చేసుకున్న ధూం ధాం చిత్రం.. ఇప్పుడు థియేట్రికల్ రిలీజ్ కు సిద్ధమవుతోంది. 20 కోట్లతో ఒక ఎపిసోడ్ ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ ద్వారా సినిమాపై మంచి బజ్ నెలకొంది. పోస్టర్స్ క్రేజీ రెస్పాన్స్ అందుకున్నాయి. మల్లెపూల టాక్సీ.., మాయా సుందరి.., టమాటో బుగ్గల పిల్ల.., కుందనాల బొమ్మ.. సాంగ్స్ వేరే లెవెల్ లో మెప్పించాయి. కొద్ది రోజుల క్రితం మేకర్స్ విడుదల చేసిన థీమ్ గ్లింప్స్, టీజర్.. ఓ రేంజ్ లో అలరించాయి. అప్పటికే ఉన్న అంచనాలను మరింత పెంచాయి. ఇప్పుడు అదే జోష్ తో ట్రైలర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. "పక్కా ఎంటర్టైనర్ ధూం ధాం టైమ్ వచ్చేసింది. అన్ లిమిటెడ్ ఎంటర్టైన్మెంట్ సీజన్" అంటూ ట్వీట్ చేశారు. వెన్నెల కిషోర్ ఫన్నీ సీన్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. తన కజిన్ కోసం చెబుతూ హీరో చైతన్య కృష్ణ స్టైలిష్ గా చూపించారు. ఆ తర్వాత హీరోయిన్ హెబ్బా పటేల్ తో లవ్ ట్రాక్ ను రివీల్ చేశారు. ఇద్దరూ కలిసి లవ్ లో మునిగితేలుతున్నట్లు కనిపించారు. మళ్లీ ట్రైలర్ ఫుల్ కామెడీ మోడ్ లోకి వెళ్లింది. వెన్నెల కిషోర్, చైతన్య కృష్ణ కామెడీ అదిరిపోయింది.ట్రైలర్ చివర్లో హీరో యాక్షన్ సీక్వెన్స్ లో అదరగొట్టారు. పలు




ట్విస్టులు కూడా ఉన్నాయి. మొత్తానికి ట్రైలర్ అంతా ఫన్నీ అండ్ ఎంటర్టైనింగ్ గా సాగుతూ ఆకట్టుకుంటోంది. ట్రైలర్ లో చైతన్య కృష్ణ ఇంప్రెసివ్ గా కనిపిస్తున్నారు. హెబ్బా పటేల్ క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంటున్నారు. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ అదిరిపోయింది. సాంగ్స్ బిట్స్ ను మేకర్స్ ట్రైలర్ లో యాడ్ చేయగా.. పెర్ఫెక్ట్ సెట్ అయ్యాయి. వెన్నెల కిషోర్ ఎప్పటిలాగే ఎవర్ గ్రీన్ కామెడీతో అలరించారు. ధూం ధాం సినిమా పక్కాగా అందరికీ నచ్చుతుందని ట్రైలర్ హామీ ఇస్తోంది. సినిమాలో ట్రయాంగిల్ లవ్ స్టోరీతో పాటు తండ్రీకొడుకుల ఎమోషన్ ఉందని అర్థమవుతుంది. సోషల్ మీడియాలో వైరల్ గా మారి.. మంచి వ్యూస్ అందుకుంటోంది. గోపీ సుందర్ మ్యూజిక్ అందిస్తుండగా.. గోపీ మోహన్ స్క్రీన్ ప్లే బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సిద్ధార్థ్ రామస్వామి సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు. నవంబర్ 8వ తేదీన రిలీజ్ కానున్న ధూం ధాం మూవీ ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# 'కంగువా' రిలీజ్ కు చిక్కులు..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య.. కంగువా చిత్రంతో థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. టైమ్ ట్రావెల్ ఫాంటసీ యాక్షన్ డ్రామాగా సిరుతై శివ తెరకెక్కిస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ హీరోయిన్ గా నటిస్తున్న ఆ సినిమాను పదికి పైగా భాషల్లో విడుదల చేయనున్నారు. యూవీ క్రియేషన్స్, స్టూడియో గ్రీన్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. నవంబర్ సెకండ్ వీక్ లో రిలీజ్ చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ అనౌన్స్ చేశారు. అయితే కంగువా సినిమా రిలీజ్ కు ఇప్పుడు చిక్కులు ఎదురయ్యాయి! మూవీ విడుదల నిలిపివేయాలని ప్రముఖ రిలయన్స్ ఎంటర్టైన్మెంట్స్ సంస్థ మద్రాసు హైకోర్టును రీసెంట్ గా ఆశ్రయించింది. కంగువా నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ సంస్థ.. తమకు ఇవ్వాల్సిన మొత్తాన్ని చెల్లించకుండా కాంట్రాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిందని కేసు వేసింది. మొత్తం డబ్బులు ఇచ్చాకనే సినిమా విడుదలకు అనుమతులు ఇవ్వాలని కోర్టును కోరింది. అసలు ఏం జరిగిందంటే? స్టూడియో గ్రీన్ నిర్మాణ సంస్థ అధినేత కేఈ జ్ఞానవేల్ రాజా.. టెడ్డీ-2, ఎక్స్ మీట్స్ ఓయ్, తంగలాన్ తదితర సినిమాలను నిర్మించేందుకు రిలయన్స్ సంస్థ నుంచి రూ.99 కోట్లకు పైగా రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందుకు గాను ఇప్పటి వరకు రూ.45 కోట్లు తిరిగి చెల్లించారట. ఇప్పుడు ఆ మిగిలిన రూ.55 కోట్లు చెల్లించకుండా కాంట్రాక్ట్ నిబంధనలు ఉల్లంఘించారని రిలయన్స్ సంస్థ.. మద్రాసు హైకోర్టులో కేసు దాఖలు చేసింది. తమకు రావాల్సిన సొమ్ము అందే వరకు కంగువా థియేట్రికల్ రిలీజ్ తో పాటు తంగలాన్ ఓటీటీ విడుదలను నిలిపివేయాలని కోర్టును కోరింది. దీంతో ఈ వ్యాజ్యం జస్టిస్ కుమరేష్ బాబు ముందుకు విచారణకు వచ్చింది. ఆ సమయంలో నవంబర్ 7వ తేదీ వరకు తమకు




సమయం కావాలని స్టూడియో గ్రీన్ కోర్టును కోరింది. అప్పటి వరకు కంగువాను విడుదల చేయమని చెప్పింది. తంగలాన్ చిత్రాన్ని కూడా నవంబర్ 7వ తేదీన వరకు ఓటీటీలోకి తీసుకురాబోమని పేర్కొంది. దీంతో న్యాయమూర్తి.. కేసును నవంబర్ 7వ తేదీకి వాయిదా వేశారు. అయితే నవంబర్ 14వ తేదీన కంగువాను రిలీజ్ చేస్తామని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. అందుకు గాను ప్రమోషన్స్ కూడా చేస్తున్నారు. ఇంతలో రిలయన్స్ సంస్థ కోర్టు మెట్లెక్కింది. దీంతో అనుకున్న తేదీ లోపు కేసు క్లియర్ అవ్వకపోతే.. కంగువా రిలీజ్ కు చిక్కులు తప్పవనే చెప్పాలి. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613